నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి..

ప్రకాశం బాపట్ల

మంగళవారం 16 డిసెంబరు 2025 పేజీలు 8







# వాజ్‌పేయి రాజకీయ జీవితం స్ఫూర్తిదాయకం

దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం: మంత్రి డాక్టర్ స్వామి

మోడీ పాలనలోనే దేశం సుభిక్షం: బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

పాత బైపాస్‌కి వాజ్‌పేయి సర్కిల్‌గా పేరు: ఎమ్మెల్యే దామచర్ల

అట్టహాసంగా స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ



8 లో...

# అమరజీవి ప్రాణత్యాగాన్ని స్మరించుకుందాం

ఒంగోలులో ఘనంగా అమరజీవి వర్ధంతి వేడుకలు

ఘన నివాళులర్పించిన మంత్రి స్వామి, కలెక్టర్, ఎమ్మెల్యేలు బీఎన్, అశోక్‌రెడ్డి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు రాష్ట్రం అవతరించిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం శ్రీఅమరజీవిపొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ ఎదురుగా ఉన్న శ్రీఅమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్ విజయ్‌కుమార్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటుఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి 15 కేజీల కిలోల బరువు తగ్గిన

మిగతా 6లో

## గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం కూటమి ప్రాధాన్యత

రావినూతల, చందలూరులో జూనియర్ కళాశాలలు ఏర్పాటు

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి



అద్దంకి, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గ్రామాల్లోనూ పట్టణాలకు ధీటుగా పూర్తి స్థాయిలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం, రావినూతల గ్రామంలో సోమవారం మంత్రి గొట్టిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రూ.1.30 కోట్లతో నిర్మించిన అంతర్గత రహదారులు, కల్వర్టులు, సైడు కాల్వలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఆ తరువాత రావినూతల గ్రామంలోనే రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా చెప్పారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు 30 హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కటీ రూ.36 లక్షలతో నిర్మించే హెల్త్ సబ్ సెంటర్లతో నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సెంటర్ల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను సంబంధిత తహశీల్దార్లు వెంటనే గుర్తించాలని ఆదేశించారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి

మిగతా 6లో



జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించారు.





న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వనీవైష్ణవ్‌ను రాష్ట్ర విద్య, ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి నారా లోకేష్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ సహచర పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | BAPATLA బాపట్ల



## పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

బాపట్ల, మేజర్‌న్యూస్:అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం చీరాల ఆర్‌ఆర్ రోడ్ కామధేను కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆత్మార్పణతోనే దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మండల టిడిపి అధ్యక్షులు గంజి పురుషోత్తం, పట్టణ టిడిపి అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## డివైడర్లను ఢీకొట్టిన కారు బోల్తా

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వైపు నుండి చీరాల వెళ్లే క్రమంలో అన్నపూర్ణ థియేటర్ సినిమా థియేటర్ ఎదురుగా ఉన్న డివైడర్లను ఢీకొట్టిన కారు, ఒక్కసారిగా బోల్తా కొట్టింది. కారులో ఉన్న నలుగురు యువకులకు చిన్న చిన్న గాయాలు అవ్వడంతో. అంత ఊపిరి పీల్చుకున్నారు.కారు లో ఉన్న ,బెలూన్స్ ఓపెన్ కావడంతో భారీ ప్రమాదం నుంచి తప్పించుకున్న యువకులు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అమరజీవి జీవితం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చీరాలలో ఆయన విగ్రహానికి దళిత బహుజన పార్టీ నేతలు నివాళి అర్పించారు. కార్యక్రమంలో షరీఫ్, రహీమ్, శేఖర్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు ఆశయం కోసం కృషి చేయాలి

చీరాల రూరల్ న్యూస్ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆత్మార్పణ చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విశ్రాంత స్పేస్ సైంటిస్ట్ లిడా. అందే మురళీ వరప్రసాద్‌లి పిలుపునిచ్చారు.ఈపురుపాలెం పంచాయతీలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లిలిగొద్దంటి చంద్రమౌళి,వడలి రాధాకృష్ణ,కర్నాటి హరిప్రసాద్,అవ్వారు సాంబయ్య,గుర్రం వెంకటేశ్వర్లు,గెల్లి పున్నారావు,దామర్ల వెంకట్రావు,చీమకుర్తి లక్ష్మీ దుర్గ,సంక సురేంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య విలువైన జీవితానికి పునాది



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "కెరియర్ గైడెన్స్" కు సంబంధించి ఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ లోని "గోపాల్స్" సంస్థ సభ్యులు జై శివకుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా కోర్సును ఎంచుకోవటమే గాక, అందులో పూర్తి స్థాయి పరిజ్ఞానాన్ని పొందడం ద్వారా మంచి కెరీర్ వైపు జీవితాన్ని మలుచుకోవచ్చు" అని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జె శివకుమార్ మాట్లాడుతూ " పరీక్షలు ర్యాంకుల లక్ష్యం కాకుండా ప్రతి విషయంలో పూర్తి నాణ్యమైన అభ్యసనం ,అధ్యయనం ఉంటే విలువైన పనిలో ఉద్యోగంలో ఉత్తమంగా రాణిస్తూ దేశానికి మంచి సేవలు చేయడం ద్వారా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని" అన్నారు. అంతేకాక ఈ విషయాలకు సంబంధించి పాఠశాల విద్యార్థులను ప్రత్యక్షంగా చర్చలో పాల్గొనే లాగా పలు ప్రశ్నలతో వారి మనోభావాలను వ్యక్తిపరిచేలాగా చక్కని ప్రసంగం కొనసాగింది. జీవితంలో కాలం విలువను, చదువు గొప్పతనాన్ని, జీవనశైలిని వివరిస్తూ పిల్లల సహజ తప్పిదాలను వారికి వారే గుర్తుపట్టేలాగా అందర్నీ ఆకట్టుకునేలా పలు ఉదాహరణతో పిల్లలు విద్య పట్ల, విలువల పట్ల అవగాహన కలిగే విధంగా ప్రసంగించారు. పేరుతో పాటే ఉత్తమ రైతుగా సేంద్రియ ఎరువులు వాడకుండా పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన గోవాడ గ్రామానికి చెందిన నరిసెట్టి రమేష్ బాబు వ్యవసాయం గురించి , రాబోయే కాలంలో వచ్చే సమస్యల గురించి వివరించారు. అనంతరం వీరు ఇరువురిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో ప్రతిభను కనబరిచిన పదవ తరగతి విద్యార్థులు అశోక్ బాబు, వైష్ణవి, విజయ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, చందలూరు నారాయణరావు, బండి నాగేశ్వరరావు, కృష్ణారావు, ఖాదర్ బాషా, సంధి రెడ్డి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## కుల భేదాలులేని హిందూ సమాజ నిర్మాణం కావాలి




నగరం, మేజర్‌న్యూస్: హిందువుల్లో ఐక్యతను సాధిస్తూ, కుల భేదాలులేని హిందూ సమాజ నిర్మాణం కావాలని అయోధ్య రామాలయ యంత్ర సమర్పకులు అన్నదానం చిదంబరశాస్త్రి ఆకాంక్షించారు. సోమవారం మండల పరిధిలోని సజ్జావారిపాలెంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ హిందూ ధర్మం యొక్క విశిష్టతను అందరికీ తెలియజేస్తూ, మతమార్పిడి జరగకుండా హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అద్దేపల్లి రాఘవులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గుంటూరు విభాగ్ ప్రచారక్ గౌతమ్, జిల్లా కార్యవాహ వరికూటి శివగోపి, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, ఉల్లంగుంట గోపికృష్ణ, శిఖరం సత్యలక్ష్మి, మాధవి, కృష్ణకి షోర్, విఖనసాచార్యులు, పొన్నపల్లి సత్యనారాయణ, చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఏవిపికె సేవలు స్ఫూర్తిగా తీసుకోవాలి

నగరం, మేజర్ న్యూస్: స్థానిక మండల యుటీఎఫ్ సీనియర్ నాయకుడు, సీపీఎం సభ్యుడు ఏవిపీకే సుబ్రహ్మణ్యం సేవలను ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు స్ఫూర్తిగా తీసికోవాలని, సమాజం, కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. మండల కేంద్రమైన నగరంలో ఏవిపీకే సుబ్రహ్మణ్యం సంతాప సభకు స్థానిక మండల కార్యదర్శి కొప్పుల గోపి అధ్యక్షత వహించారు. తొలుత సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ మణిలాల్, యుటిఎఫ్ నాయకుడు కె. సాయిప్రసాద్, చెరుకుపల్లి ఎంఇఓ టి. నవీన్‌కుమార్, ఆయా సంఘాల నాయకులు ఎం. చంద్రరావు, కె. ఝాన్సీ, ఎన్, కృష్ణకుమారి, మనోజ్, కెవి లక్ష్మణరావు, జి. నాగరాజు, పి. నాగమల్లేశ్వరరావు, డి. అగస్టీన్, కె. రమేష్ పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు





రేపల్లె, మేజర్‌న్యూస్: క్రిస్మస్ రాబోతోందనే సంకేతం, యేసు జననాన్ని ముందుగానే జరుపుకోవడమే కాకుండా క్రీస్తు జననానిని చాటి చెప్పేందుకు సెమీ క్రిస్మస్ వేడుకలు దోహదపడతాయని రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ కట్టుపల్లి విజయరాజు అన్నారు. సోమవారం పట్టణంలో రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ విజయరాజు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఘనంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉం ఓడాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు. సేవకులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. అనంతరం సభ్యులు కేక్ కట్ చేసి వచ్చిన దైవజనులందరికి క్రిస్టమస్ కానుకలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను అభినందించిన తాంద్ర

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం మరుప్రోలు వారిపాలెం నేషనల్ హై వే నుండి పాండురంగాపురం వరకు రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం 11 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా విడుదల చేయించినట్లు బాపట్ల మున్సిపల్ ఆఫీసు కౌన్సిల్ హాల్ లో జరిగిన సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అడిగిన ప్రశ్నకు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సమాధానంగా తెలియ జేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు తెలియ జేశారు.ఈ సందర్భంగా తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, ఎన్నో దశాబ్దాలుగా మరుప్రోలువారిపాలెం నుండి పాండురంగాపురం పోవు రోడ్డు విస్తరణకై ఆయా ప్రాంతాల, సముద్రపరివాహక గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు అని ఆ రోడ్డు విస్తరణ కల నేటికి శాసన సభ్యులు వేగేశన కృషితో తీరనున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

## అధిక రసాయన ఎరువులు వాడకం అనర్థదాయకం




అద్దంకి, మేజర్‌న్యూస్: అధిక రసాయన ఎరువులు వాడకం అనర్థదాయకమని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము తెలిపారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయం నందు నిర్వహించిన భూమి ఆరోగ్యం మరియు భూసారం పై శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ భూమిలో అధిక రసాయన ఎరువులు వాడకం వలన మంచి చేసే సూక్ష్మ జీవులు చనిపోతున్నాయని తెలిపారు. భాస్వరం నీ కరిగించడానికి పాస్ఫో సాల్యూబుల్ బాక్టీరి యా బాగా పని చేస్తుందని ఒక హెక్టార్ కి ఒక లీటర్ బాక్టీరి యా తీసుకొని పశువుల ఎరువు లో కలుపుకొని పొలంలో చల్లుకున్నచో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. కార్యక్రమం 30 మంది రైతులకు 50 కేజీ ల చొప్పున జింక్ సల్ఫేట్, పాస్ఫో సాల్యూబుల్ బాక్టీరియా ఒక లీటర్ పొటాష్ సాల్యూబుల్ బాక్టీరియా ఒక లీటర్ ఉచితం గా అందించారు. కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ, కొరిశపాడు వ్యవసాయాధికారి రామ్మోహ న్ రెడ్డి, రాధారాణి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# అమరజీవికి ఘన నివాళులు




## తూమాడులో జలసురక్షమాస వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆర్డబ్ల్యుఎస్ ఏఈ జాన్ పాల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని తూమాడు గ్రామంలో జల సురక్ష మాస వేడుకలు నిర్వహించారు. తొలుత ఆ గ్రామంలో రక్షిత మంచినీటి ట్యాంకు పరిధిలో ఉన్న జెసిపి ద్వారా మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు ప్రతి 15 రోజులు ఒక్కసారి వాటర్ ట్యాంక్‌ను కోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన నీరు తాగితే ఎటువంటి రోగాలు ప్రజలకు వ్యాపించవని మరోసారి గుర్తు చేశారు. వీరి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, గ్రామ టిడిపి నాయకుడు తోక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సిఐటియు జెండావిష్కరణలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా అన్ని సంఘాలు, గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. సోమవారం మండలంలోని ఎండ్లూరు, మంగమూరు, పేర్నమిట్టలలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మైనంపాడులో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సంతనూతలపాడులో ఆటో కార్మికులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు మండల కన్వీనర్ షేక్ మస్తాన్ నాయకులు ఎస్.కె.నాగూర్, కె.ఎలీషా, కె.పోతగిరి, ఎన్.శ్రీను, పి.శ్రీమన్నారాయణ, వి.సంపత్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, నాయకులు ఎన్.ధనలక్ష్మి, గంగాభవాని, రాజేశ్వరి, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు ఎం.ప్రతాప్, రంగయ్య, వెంకట్రావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రాఘవ పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పురపాలక సంఘం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్‌నగర్‌లో డోర్ టు డోర్ కలెక్షన్‌లో తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం నందు ప్రజలకు మున్సిపల్ కమీషనర్ వై.రామకృష్ణయ్య అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ డి రమణారెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు గంగుల శివ పార్వతి, మెప్మా రూపాలక్ష్మి, మెప్మా ఆర్పీలు దొంతు రమణమ్మ, అనిత, వెన్నెల స్లం సమైక్య, మేరీ మాత సమైక్య సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది






ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాపనపల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తియని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బలసా సురేష్, కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు, ఉప కార్యదర్శి దివ్యనంద గుప్త, కోశాధికారి మేడ అర్జున్,కమిటీ సభ్యులు తాతా రామ చంద్రరావు, బాపనపల్లి పవన్ కుమార్, తాత సత్యనారాయణ, పచ్చిపులుసు కృష్ణ, కనుమర్లపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో ...**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు తహశీల్దార్ టి.శ్రీనివాసులు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన అల్లడి వెంకటేష్‌కు సుమారు పది సంవత్సరాల క్రితం పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం మాచవరం గ్రామానికి చెందిన మహాలక్ష్మితో వివాహమైంది. పెళ్ళైన నాటి నుండే వెంకటేష్ అక్కలు రమణ శబరి అత్తింటి వారి నుండి అదనపు కట్నం కోసం వేధింపులు జరుగుతున్నాయని మహాలక్ష్మి బంధువులు చెబుతున్నారు. సుమారు రెండు నెలల క్రితం భార్యాభర్తలకు మనస్పర్ధలు రావడంతో మహాలక్ష్మి తన పుట్టింటికి వెళ్లి మాచవరంలో తల్లిదండ్రులతో నివసిస్తుంది. గత శనివారం రాత్రి వెంకటేష్ మాచవరం గ్రామానికి వెళ్లి కూతురికి బంగారం చేయించిచినట్లు తన పద్ధతి మార్చుకున్నానని నమ్మించాడు ఆ రాత్రికి అక్కడే ఉండి మరుసటి రోజు ఉదయం ఐదు గంటలకు నమ్మకంగా భార్యను తీసుకుని ఏల్చూరుకు బయలుదేరాడు. రొంపిచర్ల వద్ద ఎన్ఎస్పి కాలువ వద్దకు రాగానే భార్యతో వాదన దిగి ఆమె ధరించిన చలి కోటుకు ఉన్న లేస్‌తో గొంతుకు బిగించి హత్య చేసి మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై పెట్టుకుని సంతమాగులూరు పోలీస్ స్టేషన్ను వచ్చి తన భార్యను హత్య చేసినట్టు చెప్పి లొంగిపోయాడు వెంటనే స్పందించిన ఎస్సై పట్టాభి రామయ్య మృతురాలు బ్రతికి ఉంది అనే అనుమానంతో సంతమాగులూరు వైద్యశాలకు తరలించ గా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు దీనితో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు నిందితుడిని కఠినంగా శిక్షించాలని మృతురాలి బంధువులు కోరుతున్నారు

# విగ్నేష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి శ్రేణులు



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డిని టిడిపి శ్రేణులు సోమవారం పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డికి శాలువాకప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. విగ్నేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ ఎంపీటీసీ గాలి ముట్టి నరసింహారావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, ప్రముఖ విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, టిడిపి నాయకులు వీరిశెట్టి సురేష్, షేక్ మొహమ్మద్, ముని శ్రీను, షేక్ రఫీ తదితరులు ఉన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందాలి: ఎస్పీ

**జిల్లా పోలీసు 'మీకోసం'కు 90 ఫిర్యాదులు**




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదులపై తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 90 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ సమస్యలకు సంబంధించిన వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీకి పోలీస్ అధికారులకు అందించి, వారి సమస్యలను వివరించారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల నేపథ్యాన్ని తెలుసుకొని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణ కుమార్, ఒంగోలు తాలూకా ఇన్స్పెక్టర్ విజయకృష్ణ, దర్శి ఇన్స్పెక్టర్ రామారావు, కంభం సీఐ మల్లికార్జున, కనిగిరి సీఐ శ్రీనివాసులు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.



## రోబోటిక్ విద్యలో శిక్షణ విజయవంతం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం ఆధ్వర్యంలో ఐ4 రోబోటిక్ ఇన్స్టిట్యూట్, టెక్నోరీచ్ యూఎస్ఏ వారి సహకారంతో ఈ నెల 13, 14 తేదీలలో కరవదిలోని శివానంద విద్యాలయంలో విద్యార్థులకు రోబోటిక్ విద్యలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా జెవెన్ సిద్ధార్థ, అనర్ఘ్య పోలిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఆరు పాఠశాలలు నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తి కరంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ట్రస్ట్ తరఫున రాయని సుబ్బరామయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్స్ అయినా బూదవాడ రావినూతల ఇంకొల్లు దుద్దుకూరు, చెన్నారెడ్డిపల్లి, కరవది శివానంద పాఠశాలలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరజీవికి అన్నా ఘన నివాళి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కోరుతూ ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

## న్యూమెన్ గార్మెంట్స్ షాపును ప్రారంభించిన విగ్నేష్‌రెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాథపురం లోని గీతాంజలి స్కూల్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన న్యూమెన్ గార్మెంట్స్ షాప్ ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు పృథ్వి, ప్రశాంత్ మాట్లాడుతూ తమ షాపులో అన్ని రకాల బ్రాండెడ్ వస్త్రాలు లభిస్తాయి అన్నారు. నూతన షాపు ప్రారంభానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కందుల విఘ్నేష్ రెడ్డి షాప్‌కి వచ్చి షాపింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాండెడ్ వస్త్రాలతో షాపు నిర్వాహకులు పృథ్వి, ప్రశాంత్ షాప్‌ను ప్రారంభించారన్నారు. ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా సహకరించి, కొనుగోలు చేసి సపోర్ట్ చేయాలని కోరారు.



సూర్య www.suryaa.com




## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు కలెక్టర్ భవన్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ రాజాబాబుని గిద్దలూరు శాసనసభ్యుల ముత్తుముల అశోక్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. పశ్చిమ ప్రకాశంలో గిద్దలూరు వెనుకబడిన ప్రాంతం అని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు సహకారం అందించాలని కలెక్టర్‌కు విన్నవించారు.



## పొట్టి శ్రీరాములు వర్ధంతిలో ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులో భాషాప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు కోసం, నిమ్నజాతి అభ్యున్నతి కోసం తుదిశ్వాస వరకూ పోరాడి అమరులైన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఒంగోలు పట్టణంలోని వారి విగ్రహానికి రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, సహచర ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కలసి నివాళులర్పించారు.



## కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు వర్ధంతి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల, డిసెంబర్ 15: భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనకు అమూల్య త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తిదాయకుడని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆయన పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, ఆర్డీఓ గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంత రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లంకివానిదిబ్బలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం

రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రహదారులను అభివృద్ధి పరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.సోమవారం రేపల్లె మండలం లంకెవానిదిబ్బ గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ గ్రాంట్ ద్వారా 30 లక్షలతో నిర్మించిన సి సి రోడ్ ను ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్ధసారధి తో కలిసి మంత్రి అనగాని ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రహదారులు సరిగా లేక ఎన్నో ప్రాణాలను గాలిలో కలిపి ఆ పాపాన్ని వైసిపి ప్రభుత్వం అండగట్టుకుందన్నారు కూటమి ప్రభుత్వ%శీ% అధికార%శీ% లోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామీణ ప్రాంతంలో రహదారులను నిర్మిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు రహదారుల నిర్మాణానికి ప్రత్యేకంగా



నిధులు కేటాయిస్తూ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రతి రహదారిని నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సర్పంచ్ చిలకలపూడి పాపారావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొప్పనాతి రాజశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీడిపప్పు కుటీర పరిశ్రమకు ఎమ్మెల్యే సందర్శన

వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండలంలో ఉన్న జీడిపప్పు కుటీర పరిశ్రమను చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జీడిపప్పు పరిశ్రమలోని ప్రస్తుత వ్యాపార పరిస్థితులు, కార్మికుల ప్రాధాన్యత, తయారీ నాణ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంత భారత్ క్యాషూ ప్రొడక్ట్స్ నిర్వాహకులు ప్రత్తివెంకటసుబ్బారావు మాట్లాడుతూ, ఆధునిక యాంత్రీకరణతో తయారయ్యే జీడిపప్పుతో పోల్చితే వేటపాలెంలో కుటీర పరిశ్రమగా చేతితో తయారు చేసే జీడిపప్పుకు ప్రత్యేకమైన నాణ్యత, మార్కెట్‌లో మంచి గుర్తింపు ఉందని వివరించారు. అలాగే ఈ పరిశ్రమ వేలాది కార్మికులకు జీవనాధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇటీవల జీడిపప్పు మార్కెట్ కమిటీ విషయంలో కొన్ని మార్పులు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు



డుకి వినతులు అందజేశామని ఎమ్మెల్యే మాలకొండయ్య తెలిపారు. పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం తగిన సహాయ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతవరపు జనార్ధన రావు, తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ, చీరాల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సురేష్, నాసిక వీరభద్రయ్య, శివ శంకర్, వీరంజనేయులు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండలం పోతుమర్రు గ్రామంలో ని తెలుగు బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టార్ ఫెస్టివల్ అండ్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా ఏర్పాటుచేసిన క్రిస్మస్ స్టార్ ను ఎమ్మెల్యే ఆనందబాబు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ ప్రార్థన కూడికలో పాస్టర్ దావులూరి జయకుమార్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని,ప్రపంచంలో అత్యధిక శాతం ప్రజలు క్రిస్మస్ పండుగను ఎంతో వేడుకగా జరుపుకుంటారన్నారు.ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే ఆనందబాబు చూపించారు. కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ



విజయబాబు,గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు,జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,టీడీపీ నాయకులు గోసే రవి,కూచిపూడి రవికాంత్, ఈపూరు రమేష్,కూచిపూడి ప్రసాద్, దోప్పలపూడి సుధాకర్, వేల్పుల రవిప్రసాద్,కేసాని శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు వారి హృదయాల్లో చెరగని ముద్ర పొట్టి శ్రీరాములు

రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాల ప్రజలు జీవితాంతం గుర్తుంచుకునే వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు సోమవారం పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాల ప్రభావంతో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని ఉప్పు సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధీరోదాత్తుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం పోరాడారని అన్నారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలు అని తెలిపారు.



## మంత్రులను కలిసిన మైనేని చౌదరి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్..స్టాంప్స్ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ మరియు గృహ నిర్మాణ మరియు పౌర హక్కుల శాఖ మాత్యులు కొలుసు పార్ధసారథి లను వేమూరు మండలం పెనమర్రు గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త మైనేని సత్యనారాయణ చౌదరి ఆదివారం రేపల్లెలో వారిని కలిసి ముచ్చరించారు.



## పీజీఆర్ఎస్ ద్వారా 173 అర్జీల పరిష్కారం

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లాలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల తహసిల్దార్ కార్యాలయాల్లో నమోదైన ప్రతి అర్జీని పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సూచించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కి విన్నవించారు. 173 అర్జీలు నమోదయ్యాయి. కొన్నిటికి వెంటనే పరిష్కారం చూపగా, మరికొన్ని పరిశీలన, విచారణకు ఆదేశించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం: గూడూరి ఎరిక్షన్





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపనున్నట్లు నియోజకవర్గ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన యర్రగొండపాలెంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా డయాలసిస్ కేంద్రం, రక్తనిధి విభాగం, అత్యవసర సేవల విభాగం, వ్యాధి నిర్ధారణ ల్యాబ్‌లను సందర్శించి సేవల తీరును తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఇంకా చేపట్టాల్సిన ఆధునికీకరణ పనులు ఏవైనా ఉంటే వాటిని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంతో పాటు ఐదు మండలాల ప్రజలకు ఈ ఏరియా ఆస్పత్రే ప్రధాన ఆధారమని, అవసరమైన అన్ని వైద్య సేవలు ఇక్కడే అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. చిన్న సమస్య నుంచి పెద్ద చికిత్స వరకు రోగులు బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆస్పత్రిని సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం రోగుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పేదలకు సేవ చేసే అవకాశం దేవుడు వైద్యులకు ఇచ్చాడని, ప్రతి ఒక్కరూ తమ వృత్తికి న్యాయం చేస్తూ కష్టపడి పనిచేయాలని కోరారు. యర్రగొండపాలెం ఏరియా ఆస్పత్రిని అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ ఆస్పత్రిగా నిలపాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎదిద్యా, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగళ రెడ్డి, మండల నాయకులు మహేష్ నాయుడు, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, వెంకట కోటయ్య, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిసిరోడ్లు, సైడు కాలువలకు శంకుస్థాపన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతల పాడులోని వీఐపీ రహదారి చర్చి సమీపంలో కోటి 45 లక్షల రూపాయలు వ్యయం కాగల ఆర్ అండ్ బి రహదారి సిసి రోడ్లు, సైడ్ కాలవలకు సోమవారం ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. సంతనూతల పాడులోని పశువుల హాస్పిటల్ రహదారి పక్కన నుండి ఎమ్మెస్సార్ కళాశాల కొణిజేడు డొంక టర్నింగ్ వరకుగల సీసీ రోడ్లను, సైడ్ కాలవలను, అదేవిధంగా సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ పక్కన గల గ్రామపంచాయతీ రహదారి మొదట నుండి, బ్రహ్మంగారి గుడి వరకు సిసి రోడ్లు, సైడ్ కాలవలను ఈ సందర్భంగా నిర్మించనున్నారు. కాల వలను ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించ నున్నారు. రాష్ట్రంలో టిడిపి పాలనలో అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉన్నట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా జరిగిన సభలో పేర్కొన్నారు. ఈ సభకు సంతనూతలపాడు మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు అధ్యక్షత వహించారు. మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు కోరిక మేరకు తాను ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసినట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా వివిధ గ్రామాలకు రోడ్లు, సైడ్ కాలలకు నిధులు మంజూరైనట్టు వెల్లడించారు. జిల్లాలో ముఖ్యంగా సంతనూతల పాడు నియోజకవర్గంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు తాను ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ జాన్ వలి, ఆర్ అండ్ బి. జే.ఈ. దాసరి మాధవరావు, తాహసిల్దార్ ఎస్-ఎల్.నారాయణ రెడ్డి, ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త కొప్పోలు రామారావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, ఆలయాల చైర్మన్‌లు దుంపా సుబ్బారెడ్డి, ఎస్. ఉమామహేశ్వరరావు లు, గుమ్మలం పాడు టిడిపి అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్, గుమ్మలం పాడు సొసైటీ అధ్యక్షులు బి. రంగనాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కెవి.శ్రీలత, సొసైటీ డైరెక్టర్ టి. నరసింహారావు, విద్యుత్తు లైన్ మాన్ షేక్ వహెబ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎస్ వి. సుబ్బారావు, టిడిపి, జనసేన పార్టీ నాయకులు షేక్ నాయబ్, కాలేసా, నువ్వుల మీరయ్య, నాదెళ్ల, ఆంజనేయులు, నంద్యాల రామయ్య, గడ్డం ఏడుకొండలు, కొప్పోలు శీను, మార్పుడి జనార్ధన్, దాసరి బాబురావు, జి.చేజర్లయ్య, కోతి కోటేశ్వరరావు, ఎస్.కొండలరావు, అశోక్, రాంబాబు, నాగరాజు, కొత్తపల్లి పద్మావతి, కే.ఆంజనేయులు, సంతనూతలపాడు ఇన్చార్జి కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొదింస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల డివిజన్ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. క్రికెట్ ఆడి ఉపాధ్యాయులను ఉత్సాహ పరిచారు. ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో ఎంతో ఒత్తిడితో జీవనం సాగిస్తుంటారని ఉల్లాసంతో ప్రశాంతంగా ఉండేందుకు ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జె.ప్రసాదరావు, దేవిరెడ్డి రామిరెడ్డి, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు ఏ.రవి, కె.మారుతీ కుమార్, కె.నాగప్రసాద్, ఆంజినాయుడు, ఆర్.శ్రీనివాసులు రెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి ఉన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

### నివాళులర్పించిన జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు తెలుగుజాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ప్రాణత్యాగంతో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చిన ఓబులేసు, ఎస్‌డిసిలు శ్రీధర్ రెడ్డి, కుమార్, జాన్సన్, మాధురి, విజయజ్యోతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఒ వెంకటేశ్వరరావు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపండి

### 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారించేలా ప్రత్యేక దృష్టి సారిం చాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. సోమ వారం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ హాల్లో నిర్వహి ంచిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, కుమార్, జాన్సన్, కళావతి, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతిరోజు మానిటర్ చేస్తూ ఎలాంటి పెండింగ్ ఉంచుకుండా నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి వర్ధంతి

### నివాళులర్పించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్: త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు ఉద్యమస్ఫూర్తి నేటికీ మార్గదర్శమని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. అమరజీ 73వ వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ సిబ్బంది శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా శ్రీరాములు గారు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షతో ఆత్మార్పణ చేసి అమరుడయ్యాడని పేర్కొన్నారు. గాంధీ మార్గాన్ని అనుసరించి అనేక జాతీయ ఉద్యమాలలో ప్రముఖ పాత్ర పోషించారని, సత్యం, అహింస అనే ఆశయాలతో హరిజనుల ఉద్ధరణకు కృషి చేశారని, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన సేవలు ఎనలేనివని జిల్లా ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డీటీసీ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆర్ఐ రమణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యుత్తును పొదుపుగా వాడాలి: ఎమ్మెల్యే ఉగ్ర




కనిగిరి, మేజర్‌న్యూస్:విద్యుత్‌ను వినియోగ దారులు పొదుపుగా వాడాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు .ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ తయారు ఎంతో ఖర్చుతో కూడినదని ప్రభుత్వం సబ్సిడీతో విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ తయారీకి సబ్సిడీ ఇస్తున్నదని తమ గృహాలపై సోలార్ ప్యానెళు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగించుకోవడంతోపాటు మిగులు విద్యుత్ ను ప్రభుత్వానికి అమ్ముకోవచ్చని తెలిపారు. ఎల్ఈడి బల్బులు వినియోగం ద్వారా విద్యుత్ వాడకం తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఈఈ ఉమాకాంత్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్, రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కె.మారుతీ కుమార్, కె.నాగ ప్రసాద్, ఆంజినాయుడు, విద్యుత్ సిబ్బంది వై.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మార్పణ దినోత్సవంలో మండల ఆర్యవైశ్య నాయకులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు 73 ఆత్మార్పణ దినోత్సవంలో మండల ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 73వ ఆత్మార్పణ దినం ప్రభుత్వ అధికారికంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలోని మండలం నుంచి జిల్లా వాసవి సేవా అధ్యక్షులు అమర నాగభాను, ప్రకాష్ రావు, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గార్లపాటి కృష్ణా, మారెళ్ల గ్రామంలోని పొట్టి శ్రీరాములు వారసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## వల్లూరమ్మతల్లికి మంత్రి స్వామి ప్రత్యేక పూజలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వల్లూరమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బొజ్జ శ్రీనివాసరావు, ఆలయ పూజారులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్యాగమే ఆయుధంగా ప్రత్యేక రాష్ట్ర సాధన



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అమరజీవి కీ.శే. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి దేవస్థానం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పందిటి హరీష్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ త్యాగమే ఆయుధంగా పోరాడితే ఎంతటి చరిత్రైనా మారుతుందని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జ్ షేక్ . గౌస్ బాష, యర్రగొర్ల రమేష్, నోస్సం నాగేంద్ర చారి, మెంట నరసింహారావు, కావేరి రసూల్, టీడీపీ మోబిన మవులాలి పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



చీరాల మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని 31వ వార్డులో ఉజిలీ పేట ఎరుషలేము చర్చిలో సెమీ క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ దేవ సహాయం ఆధ్వర్యంలో చర్చి పరిధిలోని మహిళలందరికీ చీరల పంపిణీ చేపట్టారు. అలాగే సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి క్రిస్మస్ సందేశాన్ని పంచుకున్నారు. కార్యక్రమానికి 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందం ముఖ్య అతిథిగా హాజరై, మహిళలకు చీరలు అందజేశారు. ఆయనతో పాటు సల్లూరి సజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ సతీష్ పాల్, పాస్టర్ రతన్ రాజు, పాస్టర్ ఎలీషా రెడ్డి, బ్రదర్ జై కుమార్, పాస్టర్ ప్రభాకర్, బిషప్ డానియల్, రమేష్ తదితరులు పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. సేవా భావంతో, సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని భక్తులు, మహిళలు హర్షాతిరేకాలతో అభినందించారు.

## అమరజీవి ప్రాణత్యాగాన్ని స్మరించుకుందాం

**మొదటి పేజీ తరువాయి** తర్వాత ప్రజలందరూ కూడా ఆయనకు సంఘీభావం తెలిపి మహా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి మరణించిన 10 నెలల తర్వాత ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ప్రభుత్వం ప్రకటించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్. రియాజ్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మణనాయక్, స్టెప్ సీఈఓ శ్రీమన్నా రాయణ, ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు అర్బన్ తహసిల్దార్ మధుసూదన్‌రావు, ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు పొదుపుపై ప్రజల్లో అవగాహన పెరగాలి

### ఇంధన పొదుపు అవగాహన ర్యాలీని ప్రారంభించిన జేసీ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యుత్ పొదుపు, సమర్థ వినియోగంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ప్రకాశం సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు పట్టణంలో ఇంధన పొదుపు అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ భవన్ వద్ద జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. విద్యుత్ భవన్ వద్ద నుంచి చర్చి సెంటర్ వరకు కొనసాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు, యువతకు విద్యుత్ పొదుపు గురించి అవగాహన కల్పించాలన్నారు. ఇది దిశగా రూపొందించిన పోస్టర్లను, బ్యానర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ ఎస్.ఈ. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేసి మెరుగైన ఫలితాలు సాధిద్దాం

### స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ పి.రాజాబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తేనే సమాజం సమగ్రంగా సత్వర అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఈ దిశగా మద్దతివ్వాలని ఆయన కోరారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సోమవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఒకే లక్ష్యంతో పని చేస్తున్నందున కలిసి ముందుకు సాగితే సత్వరమే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చన్నారు. సమన్వయంతో పనిచేస్తే ఆయా కార్యక్రమాల ద్వారా సమాజంపై మరింత సానుకూల ప్రభావం ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రకాశం యువ మిషన్ నోడల్ ఆఫీసర్ గిరిధర్ శర్మ, జిల్లా బాలల సంక్షేమ అధికారి దినేష్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసి అనిల్ కుమార్, ఆర్ఐఓ ఆంజనేయులు, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ తరపున ఆర్. సునీల్ కుమార్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ తరపున ప్రియాంక, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు





**మొదటి పేజీ తరువాయి** పవన్ కళ్యాణ్ ఇప్పటికే రూ.21.50 కోట్లు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు**

విద్యార్థులు కష్టపడి చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఎస్ ఆర్ ఆర్ ప్రాజెక్ట్స్, అసిస్ట్ సంస్థ సహకారంతో రావినూతల ఉన్నత పాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థులకు మంత్రి ఉచితంగా సైకిళ్లను అందజేశారు. గతంలో ఒక్కో టీచర్ రెండు, మూడు సబ్జెక్ట్‌లను బోధించేవారన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఒకేసారి 16,300 ఉపాధ్యాయులను డిఎస్సీ ద్వారా నియమించామని చెప్పారు. అదే విధంగా రావినూతల, చందలూరు ప్రాంతాల్లో వచ్చే ఏడాదికి జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# యునైటెడ్ క్రిస్టియన్ యూత్ సెమీ క్రిస్టమస్





చీరాల మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకున్న నేపథ్యంలో సోమవారం యునైటెడ్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో చీరాల సెయింట్ మార్క్స్ లుథరన్ చర్చ్ సభ్యులు సెమీ క్రిస్మస్ వేడుకలు, ర్యాలీ ఘనంగా నిర్వహించారు. వివిధ క్రైస్తవ సంఘాలు, చర్చిలు ఐక్యంగా ఏర్పడిన ఈ వేదిక ద్వారా క్రిస్మస్ పండుగ సందేశాన్ని ఐక్యతతో ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. క్రిస్మస్ పండుగ విశిష్టతను చాటుతూ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వ విలువలను ప్రజల్లో వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరిమణులు, యువత, పాస్టర్లు పాల్గొన్నారు. ర్యాలీ ప్రారంభానికి ముందు ప్రత్యేక ప్రార్థనలు, క్యాండిల్ సర్వీస్ నిర్వహించి ప్రపంచ శాంతి, సమాజ ఐక్యత కోసం ప్రార్థించారు.

### ప్రత్యేక వాహనంలో విద్యుద్దీపాలతో పట్టణంలో ర్యాలీ

### క్యాండిల్ సర్వీసులో పాల్గొన్న క్రైస్తవులు

అనంతరం క్రిస్మస్ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో నక్షత్రాలు, బెలూన్స్ ఏర్పాటు చేయగా శాంతా క్లాజ్ చిన్నారులను ఉత్సాహంగా అలరించారు. ర్యాలీ వీధుల్లో బాణా సంచాలు కాల్చుతూ, నగర ప్రధాన వీధుల గుండా సాగింది. చీరాల పట్టణం అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమం పాస్టర్లు పిల్లి దేవదాసు, నాని బాబు, గిఫ్టీ లతో పాటుగా యడం రవి శంకర్, యంద్రపాటి సంగీతరావు, యాతం క్రాంతి, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# బాపట్ల ఏవివి హైస్కూలు విద్యార్థులకు అస్వస్థత

బాపట్ల మేజర్‌న్యూస్: అస్వస్థతకు గురైన విద్యార్థులను ఏరియా వైద్యశాలకు తరలించారు. సోమవారం ముందుగా విద్యార్థి పుష్పరాజ్ సొమ్మసిల్లి పడిపోయాడు పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకు చెందిన పుష్పరాజ్ స్కూలుకు వచ్చిన వెంటనే ఫస్ట్ పీరియడ్ సోమ చెల్లి పడిపోయాడు వెంటనే పాఠశాల సిబ్బంది ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించి, ఇసిజి తీయించగా, గుండె సమస్య ఉందని డాక్టర్లు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకుని వెళ్ళాలని సూచించారు ఈ విద్యార్థి 10 రోజుల క్రితం కూడా ఇలాగే జరగడంతో డాక్టర్ సెలైన్ పెట్టి పంపించారు. మరళ ఇలాగే జరగడంతో డాక్టర్ ఇసిజి తీయించగా గుండె సమస్య ఉందని తెలిసింది. తర్వాత



కొద్దిసేపటికి మరో విద్యార్థిని పావని కు వాంతులు కావడంతో ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వ హాస్టల్లో ఉండి చదువుకునే పావని, వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామంలోని ఇంటికి వెళ్ళి ఈ రోజు ఉదయం వచ్చింది. ఇంటి దగ్గర చికెన్ తినడంతో పాటు, ఉదయం హాస్టల్లో పులిహోర తినడంతో ఒక్కసారిగా వాంతులు అయ్యాయి పావనిని పరిశీలించిన డాక్టర్ సెలైన్ పెట్టి మందులు ఇచ్చి ఇంటికి పంపించేశారు మరికాసేపటి తర్వాత ఇదే పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న సుభాష్ అస్వస్థతకు గురికావడంతో ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించిన పాఠశాల సిబ్బంది పట్టణంలోని డిఎం పల్లిలో నివాసం ఉండే విద్యార్థి సుభాష్ ఉపవాసం ఉండటంతో నీరసం వచ్చి అస్వస్థతకు గురవడంతో డాక్టర్ సెలైన్ పెట్టి చికిత్స అందిస్తున్నారు ఒకే రోజు ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో పాఠశాల సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు.



## హొరైజన్ విద్యార్థులకు ఘన అభినందనలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: న్యూ షావోలిన్ కుంగ్‌ఫు, కరాటే ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో హొరైజన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చి పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చారు. ఈ పోటీల్లో పాల్గొన్న పాఠశాలకి చెందిన 11 మంది విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రోన్జ్ మెడల్స్‌తో పాటు కప్స్, సర్టిఫికెట్లు సాధించి విజేతలుగా నిలిచారు. రేవంత్, సందీప్, నాగజస్వంత్ గోల్డ్ మెడల్స్ సాధించగా, నాగేశ్వర్‌రావు, జాన్ వెస్లీ, లిఖిత్, అభిరామ్‌లు సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నారు. తేజ, ఉదయ్ జెస్సీ, ఆదిత్య, లీలలు బ్రోన్జ్ మెడల్స్‌తో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పి. రవికుమార్ మాట్లాడుతూ, కరాటే కేవలం యుద్ధకళ మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక సమతుల్యత, క్రమశిక్షణను అలవర్చే ఉత్తమ శిక్షణా విధానమని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేలా క్రీడలు దోహదపడతాయన్నారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన కరాటే మాస్టర్ వి. సుబ్బారావు, పీఈటీ మాస్టర్ ఎస్. సురేష్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రశంసించారు.



## అధికారులు బాధ్యతతో పనిచేయాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయాన్ని సోమవారం ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంలో సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత మనపై ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అన్నారు. అనంతరం హాజరు, సర్వే రిజిస్టర్ తనకి నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. సమయపాలన పాటించకుంటే తగిన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షకీల్ ఆధ్వర్యంలో టిడిపిలోకి 20 కుటుంబాలు





వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మార్కెట్ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీలో చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. షకీల్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అలాగే చీరాల నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై నమ్మకంతో ఈ చేరికలు జరిగాయని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య , టీడీపీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మహేంద్రనాథ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా పని చేస్తోందన్నారు. చీరాల నియోజకవర్గంలో రహదారులు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని గుర్తించి ప్రజలు టీడీపీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు.



## రెండు ట్రాక్టర్ల సీజ్

వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం పందిళ్లపల్లి 216 బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్సై జనార్ధన్ పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు.

## 18న క్రిస్మస్ మహోత్సవం

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ మహోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోనే రాజుపాలెం స్టేజి సమీపంలో బాలాజీ కళ్యాణ మండపం నందు ఈనెల 18 గురువారం సాయంత్రం 7 గంటలకు క్రిస్మస్ మహోత్సవ వేడుకలు జరగనున్నాయి. హైదరాబాదు నుండి దైవ వర్తమానికులు డాక్టర్ విజయకుమార్ హాజరవుతున్నారు. ముఖ్య అతిథులుగా మార్టూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శేషగిరిరావు, టిడిపి యూనిట్ ఇన్చార్జి మార్టూరు కాకోలు వెంకటేశ్వర్లు, గౌరవ ఆహ్వానితులు మార్టూరు ఎస్సై షేక్ సైదా, ఏఎస్ఐ షేక్ బాషా పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు. మండల పరిధిలోనే దైవ సేవకులు పాల్గొని ఈ క్రిస్మస్ మహోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహ ఆధునికరణ మహోత్సవం





వేటపాలెం మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర సాధనలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వేటపాలెం ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహాన్ని ఆధునికీకరించి, మహోత్సవాన్ని ఎమ్మెల్యే మాలకొండయ్య చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దోగిపర్తి బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ, తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, ప్రాణత్యాగం దేశ చరిత్రలో సువర్ణాధ్యాయమని తెలిపారు. ఆయన త్యాగాన్ని గుర్తించి అప్పటి కేంద్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు గారికి "మెర్క్యురేటర్ ఆఫ్ ఇండియా" బిరుదు ప్రదానం చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు పొట్టి శ్రీరాములు గారు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాత మాజీటి వెంకట సుబ్బారావు, నిర్వాహకులు దోగిపర్తి బాలకృష్ణ, కొత్త శ్రీనివాసరావు,కొత్త నాగు, దోగుపర్తి సురేష్ కుమార్, నాసిక్ భద్రయ్య, ఆత్మకూరు సురేష్‌తో పాటు ఆర్యవైశ్య నాయకులు, కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరజీవికి నివాళులర్పించారు.

## మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ముసాయిదా విడుదల

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ వస్తాయిదాను సోమవారం కమీషనర్ రవీంద్ర టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి విడుదల చేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి మాట్లాడుతూ రాబోయే 20 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ తయారు చేయడం జరిగింది అన్నారు. నాలుగు జోన్లుగా విభజించి ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు. ఈ ముసాయిదాను పబ్లిక్ ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలకు



ఏమైన అభ్యంతరాలు ఉంటే జనవరి 13వ తేదీ లోపు మున్సిపల్ కార్యాలయం వద్ద లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ రవీంద్ర తెలిపారు.



## మారుతి భవన్‌కు దుప్పట్లు అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి సన్నిధిలో మారుతి భవన్ నందు వసతి గృహాలలో ఉండే భక్తుల సౌకర్యార్థం అద్దంకి పట్టణం కాకాని పాలెం చెందిన గుండ్లకమ్మ పత్రిక ఎడిటర్ పదివేల రూపాయల విలువగల దుప్పట్లను సంధిరెడ్డి కొండలరావు పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు కు అందించారు. 20 రోజుల క్రితం 10 వేలు రూపాయలు విలువగల దుప్పట్లు అందించగా ప్రస్తుతం మరో పదివేలకి ఇవ్వడం జరిగిందని దాత కొండలరావు తెలిపారు.



## కోటి సంతకాల సేకరణకు తరలివెళ్లిన వైసిపి

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముగించుకుని సంతకాలను ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయానికి తరలిస్తున్న సందర్భంగా కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ, వెలిగండ్ల మండలం వైసీపీ పార్టీ నాయకులు, జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, యస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## నేడు రెండు వాహనాలకు వేలం

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన రెండు వాహనాలను నేడు అనగా మంగళవారం ఉదయం గం.11 లకు బాపట్ల అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఒక అటుల్ ఆటో, ఒక యమహా ఎఫ్‌జడ్‌ఎస్ బైక్‌లకు నిర్వహించే వేలంలో ఆసక్తిగల పాటదారులు పాల్గొనాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.





# వాజ్‌పేయి రాజకీయ జీవితం స్ఫూర్తిదాయకం

**దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం: మంత్రి డాక్టర్ స్వామి**

**మోడీ పాలనలోనే దేశం సుభిక్షం: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్**

**పాత బైపాస్‌కు వాజ్‌పేయి సర్కిల్ పేరు: ఎమ్మెల్యే దామచర్ల**

**అట్టహాసంగా స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ**

**హాజరైన ఎమ్మెల్యేలు, కూటమి నేతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి రాజకీయ జీవితం ఆదర్శనీయమని రాష్ట్ర సాంఘుక సంక్షేమ శాఖామంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సివిఎన్ మాధవ్‌లు అన్నారు. అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఒంగోలు పాత బైపాస్ క్విస్ కళాశాల రోడ్డు జాతీయ రహదారిపై సోమవారం అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులుతో పాటు జిల్లా మంత్రి డా. స్వామి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌తో పాటు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, 20 సూత్రాల ఛైర్మన్ లంకా దినకర్, పర్యాటక సంస్థ ఏపి ఛైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, బిజేపి ఏపి రాష్ట్ర సెల్స్ కో కన్వీనర్ డా. ఎన్ సూర్య కళ్యాణ్ చక్రవర్తిలతో పాటు కూటమి నేతలు హాజరైయ్యారు. విగ్రహ ఆవవిష్కరణ అనంతరం జరిగిన సభలో మంత్రి




స్వామి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం ఆదర్శనీయం అన్నారు. ఆయన రాజకీయ జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగింపుగా ఏపిలో కూటమి పాలన సుపరిపాలన సాగిస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ మహానాయులు గురించి నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సుదీర్ఘ రాజకీయ ప్రజా నేత, పరిపాలనలో ఆయనకు ఆయనే చాటి అని రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు వాజ్ పేయి అన్నారు. ప్రతీ జిల్లాలో ఆయన విగ్రహం ఉండాలనే తలంపుతో మోడీ సర్కార్ ముందుకెళ్తుందన్నారు. మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. అనంతరం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలులో స్వర్గీయ వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. పాత బైపాస్ సెంటర్ వాజ్‌పేయి సర్కిల్‌గా నామకరణం చేస్తామని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం వక్తలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డి, పీవీ శివారెడ్డి, దారా సాంబయ్య, యోగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమరసింహం, రాయపాటి అజయ్, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులురి ఆంజనేయులు, పువ్వాడ దామోదర్, సీతారామయ్య, గుర్రం సత్యనారాయణ, రాజశేఖర్, నరాల శ్రీనివాసరెడ్డి, పిన్నంటి తిరుమల రావు, సింగోతు రాజేష్ వర్మ, బి. విజయ రావు, జిల్లెలముడీ రమాదేవి, టిడిపి, జనసేన నేతలు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థలో జగన్ పాపాలు కడుగుతున్నాం

**తప్పులు దాచేందుకు వైకాపా డైవర్షన్ పాలిటిక్స్: మంత్రులు అనగాని, పార్ధసారధి**




రేపల్లె, మేజర్‌న్యూస్: రెవెన్యూ వ్యవస్థలో జగన్ పాపాలను కడుగుతున్నాం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె నియోజకవర్గంలో సోమవారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారధి పర్యటించారు. మంత్రులిద్దరూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రేపల్లె రూరల్ మండలం రాజుకాల్వ వద్ద 10.20 కోట్ల నిధులతో నూతనంగా నిర్మిం చనున్న పెనుముడి – లంకెవానిదిబ్బ ఆర్‌అండ్‌బి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం లంకెవానిదిబ్బ గ్రామంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, విఆర్‌ఓ సంస్థ సంయుక్త సహకారంతో నిర్మితమౌతున్న 39 పీఎంఏవై గృహాలకు శంకు స్థాపన చేశారు. తదనంతరం దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన యానాదుల సామాజిక సభా మందిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిన తప్పులు ఒకదాని తర్వాత ఒకటి వెలుగు చూస్తున్నాయని, వీటిపై ప్రజలు చర్చించుకుంటారనే భయంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. టీటీడీలో వైసీపీ నేతల అరాచకాలు విచారణ సందర్భంగా బయటకు వస్తున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మరల్చేందుకు మాజీ రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు మొదటిసారిగా బయటకు వచ్చి రెవెన్యూ వ్యవస్థ సరిగ్గా లేదంటూ అబద్దాలు ప్రచారం చేయడానికి ప్రయత్నించారని చెప్పారు. అయితే జగన్‌రెడ్డి పాలనలో రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారని, దాన్ని గాడిలో పెట్టేందుకు అప్పుడు చేసిన పాపాలన్నింటినీ తాము కడుగుతున్నామని చెప్పారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ ఐదేళ్లు పాలించిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రామలక్ష్మి, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ సర్పంచ్ చిలకలపూడి పాపారావు, కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల ఛైర్మన్ పంతాని మురళీధరరావు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.





# అంగన్వాడీ కార్యకర్తలకు ఫోన్లు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేలా అంగన్వాడీ టీచర్లకు ఈ మొబైల్స్ సహకరించనున్నాయని జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.సోమవారం లంకెవానిదిబ్బ గ్రామంలో 333 మంది అంగన్వాడీ టీచర్లకు నూతన సామ్‌సంగ్ 5 జి మొబైల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, గర్భిణీ స్త్రీ, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు, చిన్నారులకు మంచి పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు, కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అలాగే రాష్ట్రంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ఇంకా బాల్య వివాహాలు కొనసాగడం బాధాకరం అంగన్వాడీ టీచర్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను చైతన్యపరిచి, ముఖ్యంగా పేద కుటుంబాల్లో కొనసాగుతున్న ఈ దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రామలక్ష్మి.సి డి పి ఓ సుచిత్ర, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 17, 18 తేదీల్లో కలెక్టర్ల సమీక్ష

**ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలి**
**కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల17, 18 తేదీల్లో జరగనున్న కలెక్టర్ల సమీక్ష సమావేశానికి అవసరమైన ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని జిల్లాకలెక్టర్ పి.రాజబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ల సమావేశానికి అవసరమైన నివేదికల గురించి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశంనిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు అభివృద్ధి



పనులగురించి, పునరావాస కేంద్రాల వివరాలను సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాగునీటి పథకాల పనులకుసంబంధించిన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆగస్టు నుంచి అమలు అవుతున్న స్త్రీ శక్తి పథకం గురించి ప్రతిస్పందన నివేదికల నుతయారు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీఅధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డ్వామా ప్రాజెక్ట్ జోసఫ్ కుమార్, గనులశాఖ డి.డి రాజశేఖర్, విద్యుత్ శాఖ ఎస్.ఇ కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో యర్రగొండపాలెం నుంచి గంజివారిపల్లి వరకు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. అదే విధంగా వెంకటాద్రిపాలెం గ్రామంలో ప్రధాన బజార్‌కు సిసి రోడ్డు నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనులకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. యర్రగొండపాలెం నుంచి గంజివారిపల్లి వరకు నిర్మించనున్న బిటి రోడ్డుతో అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు పడనుందని, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడంలో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే వెంకటాద్రిపాలెం మెయిన్ బజార్‌లో సిసి రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తొలగి వ్యవసాయ రైతులకు ప్రజలకు సౌకర్యంగా మారుతుందని వివరిం చారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని ఎరిక్షన్ బాబు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగళ రెడ్డి స్థానిక టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు.



## శక్తి యాప్‌పై అవగాహన

చీరాల మేజర్‌న్యూస్: చీరాల సబ్ డివిజనల్ పోలీస్ శక్తి బృందం మహిళా ఎస్ఐ టి. శివకుమారి ఆధ్వర్యంలో సోమవారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరావు ఆదేశాలతో, చీరాల డీఎస్పీ మొయిన్ పర్యవేక్షణలో చీరాల పోలీస్ శక్తి టీమ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వాణి అప్పర్ ప్రైమరీ స్కూల్, కదవకుదురులో విద్యార్థులు, మహిళలకు ఆపద సమయంలో పోలీస్ శక్తి యాప్‌ను ఎలా ఉపయోగించాలి, ఈవ్ టీజింగ్ జరిగితే ఎలా స్పందించాలి, వెంటనే పోలీసులకు సమాచారం ఎలా ఇవ్వాలనే అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేసి పోలీస్ సహాయం పొందవచ్చని వివరించారు. మత్తుపదార్థాలపై సమాచారం ఇవ్వాలంటే టోల్ ఫ్రీ నంబర్ 1933కు కాల్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రతి జిల్లాలో వన్ స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచిత ఆహారం, ఆశ్రయం, అవసరమైన వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నదని తెలిపారు. మహిళల కోసం 24 గంటలు అందుబాటులో ఉండే హెల్ప్‌లైన్ 181, అత్యవసర పరిస్థితుల్లో 112 ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ ద్వారా సహాయం పొందవచ్చని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంపై మహిళలు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి విషయాలు ఇప్పటివరకు ఎవరు తెలియజేయలేదని తెలిపారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

రేపల్లె మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు పొన్నూరు గౌరీ రామకుమారి అన్నారు. సోమవారం అమర జీవి పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గౌరీ రామకుమారి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రత్యేకగా నిలిచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కారేపల్లి ఈశ్వర బాబు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం తో పాటు ఉప్పు సత్యాగ్రహం సహాయ నిరాకరణ ఉద్యమం వ్యక్తిగత సత్యాగ్రహ ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షులు ఆకుల సత్యవతి, వాసవి క్లబ్ మైత్రి కపుల్స్ అధ్యక్షులు ఏందూరు రాజేష్, వాసవి క్లబ్ అనిత సెక్రెటరీ కారుమూరి నాగ లీల, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు

## మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి





బాపట్ల, మేజర్‌న్యూస్: మెడికల్ కళాశాలల పిపిపి విధానం రద్దు చేసి ప్రభుత్వమే నిర్మాణాలను పూర్తి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. పిపిపి విధానానికి వ్యతిరేకంగా సేకరించిన సంతకాల ప్రతులతో సోమవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో ఆరు నియోజకవర్గాల ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు బాపట్ల పట్టణం డిఎంపల్లి నుంచి చీలురోడ్డు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జున మీడియాతో మాట్లాడుతూ పిపిపి విధానం తెచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. పిపిపి విధానానికి వ్యతిరేకంగా జిల్లాలో అనేక ఉద్యమాలు చేసినా ప్రభుత్వ మొండి వైఖరి విడనాడడం లేదని ఆరోపించారు రాష్ట్ర వ్యాప్తంగా పిపిపి విధానానికి వ్యతిరేకంగా కోటి పైగా సంతకాలు సేకరించామని తెలిపారు జిల్లాలో సేకరించిన సంతకాల ప్రతులను తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి తీసుకుని వెళుతున్నామని తెలిపారు ఈనెల 18 వ తేదీన రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ను కలిసి సంతకాల ప్రతులను అందించి పిపిపి విధానం రద్దు చేయాలని కోరతామని తెలిపారు ఈ ర్యాలీలో వైఎస్ఆర్సిపి ఆరు నియోజకవర్గాల ఇన్చార్జిలు, పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి అన్నారు. సోమవారం వ్యవసాయ కళాశాల లో జరిగిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలనే లక్ష్యంతో 56 రోజుల పట్టు నిరాహార దీక్ష చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు తెలుగు వారికి సదా స్మరణీయుడన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు ప్రాంతాలను విడదీసి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ఆయన డిమాండు నాడు తెలుగు ప్రజలను ఏకం చేసిందని, ఆయన చేసిన ఉద్యమ ఫలితమే నేటి ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావమన్నారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు ఈ నెల 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బి.నరసింహులు మాట్లాడుతూ ఐక్యత, పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన సిఐటియు అనేక కార్మిక వర్గాల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ అమలు చేయడాన్ని సిఐటియు వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ లేబర్ కోడ్ అమలయితే కార్మికులు హక్కులు ఉండవని అన్నారు. అసంఘటిత కార్మికులైన ముఠా ఆటో బిల్డింగు కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయట్లేదని అన్నారు. 2026 జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి రుతమ్మ, ఎం మురళి, ఎన్ వీరయ్య, ఎం సరోజ, చెన్నమ్మ,పి మస్తాన్ రెడ్డి, ఓబులేసు తదితరులు జండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ పాఠశాలలో ...



రేపల్లె, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే అప్పటి కేంద్ర ప్రభుత్వం (1953) ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేసిందని 22వ వార్డు తేజ నగర్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ పాఠశాల ( బాలుర) ప్రధానోపాధ్యాయులు కె ప్రసాద్ తెలిపారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు గిరిజన సంక్షేమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆయన త్యాగం వల్లే తెలుగువారి స్వరాష్ట్ర కల సాకారమై ఆయన అమరజీవిగా కీర్తిని దక్కించుకున్నారని తెలిపారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన 58 రోజుల నిరాహార దీక్ష, చేసిన పోరాటం విద్యార్థులను ప్రేరేపించాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయకుమార్ , ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పి ఈఈని కలిసిన తాత్కాలిక లస్కర్లు



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి ఎన్ ఎస్ డివిజన్ పరిధిలో తాత్కాలిక ప్రాతిపదిన పనిచేస్తున్న లస్కర్లు సోమవారం మధ్యాహ్నం అద్దంకి ఎన్ ఎస్ పి ఈ ఈ సతీష్ ను కలిశారు. 90 మందికి పది నెలలుగా తమకు గౌరవ వేతనం అందడం లేదన్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉందని, తమకు రావలసిన గౌరవ వేతనాన్ని మంజూరు చేయించవలసిందిగా ఈ ఈ ని కోరుతూ వినతి పత్రం అందించారు.

## ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో...



బాపట్ల మేజర్‌న్యూస్: డా. ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, బాపట్లలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా. డి.డి. స్మిత్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సోమవారం డా. డి.డి. స్మిత్ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారు తెలుగు ప్రజల కోసం చేసిన అపార త్యాగాలను వివరించారు. ఆయుధాలు లేకుండా, అహింసా మార్గంలో పోరాడి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా. జి. రవిబాబు, డా. బి. శ్రీనివాసుల రెడ్డి, డా. కె.వి.ఎస్. రామిరెడ్డి, డా. ఎస్. విష్ణువర్ధన్, డా. కె. లావణ్య, డా. బి. రాజ్‌కిరణ్ తదితరులు పాల్గొని అమరజీవికి ఘన నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

అద్దంకి, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్యులు పూలమాలలతో నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం 56 రోజులు నిరాహారదీక్షలు చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశ్ పద్మేష్, 12వ వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్, ఏఎంసి డైరెక్టర్ కురిచేటి సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు, భోజన పల్లి సత్యనారాయణ, చామర్తి శ్రీనివాసరావు, గుంటూరు మాధవరావు, అరవపల్లి హనుమంతరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జువ్వాజి నాగమల్లేశ్వరరావు, సంక బాబు, మామిడి రాంబాబు, బిజెపి నాయకులు కాలేషా వలి, సుబ్రహ్మణ్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు మహా సభలు జయప్రదం చేయాలి

నగరం, మేజర్‌న్యూస్: కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా, కనీస వేతనం అమలు అయ్యేవిధంగా చట్టాలు పటిష్టంగా ఉండేలా డిసెంబర్ 31వ తేదీ నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సీఐటీయు మహా సభలో నిర్ణయాలు చేయడం జరుగుతుందని సీఐటీయు మండల కార్యదర్శి కె. గోపి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నగరంలో సీఐటీయు అఖిల భారత మహాసభలు ప్రచారంలో భాగంగా జనసమీకరణ కోసం వచ్చిన గోపి మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన ప్రమాద భరితమైన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభల్లో కార్మిక వర్గమంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత సీఐటీయు జెండా ఆవిష్కరణ గావించారు. కార్యక్రమంలో ముఠావర్కర్ల సీనియర్ అధ్యక్షుడు గాలి మరియదాసు, సీఐటీయు, ఇతర నాయకులు ఆసోది శ్రీను, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు బిజెపి నాయకులు నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కారకులైన స్వర్గీయ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగాభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పురపు నాగేశ్వర రావు,పట్టణ ట్రెజర్ నూకల శ్రీనివాసులు, మునగ నూరి రామకృష్ణ, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం.శ్రీనివాసులు, జిల్లా ఓబిసి మాజీ కార్యవర్గ సభ్యులు ఎన్.వీర చక్రం, ఉమా మహేశ్వర రావు, పదల కుంట పుల్లయ్య, సూరే కృష్ణా రావు, రవీంద్ర కుమార్, నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఉపాధ్యాయ క్రికెట్, త్రోబాల్ జట్లకు జెర్సీల బహూకరణ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల ఉపాధ్యాయ క్రీడా జట్లకు 30 (టి-షర్ట్) జెర్సీలు బహూకరించారు. దోర్నాల మండలంలో ప్రతిభ ప్రదర్శించి మార్కాపురం డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన పురుషుల ఉపాధ్యాయ క్రికెట్ జట్టు, మహిళల ఉపాధ్యాయ త్రో బాల్ జట్టులకు ఈ జెర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ బి.మస్తాన్ నాయక్, మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల హెచ్.యం.ఝాన్సీ, పి.మోహంతు నాయక్, వి.కోటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్, పి.తులసీ నాయక్, బాలగురవయ్య, క్రికెట్ జట్టు ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయ క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దాత రావికింది నరసింహా రావు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు మరింత ప్రోత్సాహం అవసరమని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. కొత్తగా అందించిన జెర్సీలు ఆకర్షణీయమైన డిజైన్‌తో జట్ల ఆత్మవి శ్వాసాన్ని మరింత పెంచాయని క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ జెర్సీలతో ఈ రోజు జరుగుచున్న మార్కాపురం డివిజన్ స్థాయి క్రికెట్, త్రో బాల్ పోటీల్లో జట్లు ఉత్తమ ప్రతిభ కనబరచాలని కార్యక్రమంలో పాల్గొన్నవారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ జెర్సీ బహుకరణ కార్యక్రమం క్రీడల అభివృద్ధికి ఒక ప్రోత్సాహకరమైన అడుగుగా నిలిచి, అందరి ప్రశంసలు పొందారు. డివిజన్ స్థాయి త్రో బాల్ మహిళ ఉపాధ్యాయ దోర్నాల జట్టు సెమీ ఫైనల్ కు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించండి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని రైతన్నలు తమ ధాన్యాన్ని రైతు సేవ కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని ముక్తేశ్వరం, అంబడిపూడి గ్రామాలలో రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకుని ఈ కేవైసీ పూర్తయిన రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించేందుకు అర్హత పొందుతారన్నారు. దళారులు, మధ్యవర్తుల మాటలు విని మోసపోవద్దని, తమ ధాన్యాన్ని ఈ కేంద్రాల ద్వారానే విక్రయించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల రైతులతో ప్రత్యేకంగా సమావేశమై ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రాధాన్యతను వివరించారు.



## మిరప తోటలు సందర్శన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మలాపురం, పెద్దారవీడు మండలం సానికవరం, చాట్లమిట్ట గ్రామాల్లోని మిరప తోటలను సందర్శించి రైతులకు తామర పురుగు నివారణకు మార్గాలు సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఉద్యాన శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు తామర పురుగు నివారణకు అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి తెలిపారు. అన్ని మండలాల్లో మిరప పండించే గ్రామాల్లో పర్యటించి రైతులకు తామరపురుగు నివారణకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## ఉచిత వైద్యం దూరం చేస్తున్న టిడిపి ప్రభుత్వం





కనిగిరి, మేజర్‌న్యూస్: పేదలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందకుండా చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబు రావు అన్నారు.సోమవారం విశాఖపట్నం జిల్లా కేంద్రంలో కోటి సంతకాల సేకరణ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పారశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్యా వైద్యం అందుకుండా ప్రవేట్ పరం చేస్తూ అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కోటిమందికి పైగా ప్రజలు సంతకాలు చేయడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని కదిరి బాబురావు అన్నారు. ఈ ఉద్యమంలో ప్రజలు, యువత, విద్యార్థులు, ఉద్యోగ ఉపాధ్యాయులు మేధావులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా వైసీపి అధ్యక్షులు కెకె రాజు, రీజ నల్ కోఆర్డినేటర్ కన్నబాబు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలోని డాక్టర్ ఎన్ టిఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సోమవారం ఎంతో గౌరవంగా జరుపుకుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్, స్టూడెంట్ యాక్టివిటీస్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కె నివేదిత అధికారికంగా స్వాగతం పలికి ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరి టంచారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం ఎస్ బేగ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు అని అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం ఎస్ బేగ్ సమావేశానికి తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న విశ్రాంత ఉద్యోగుల పెన్షనర్ల దినోత్సవం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్దంకి మండల శాఖ (రి.నెం. 88/2019) ఆధ్వర్యంలో పెన్షనర్ల దినోత్సవాన్ని ఈ నెల 17వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు భాగ్యనగర్ నాల్గవ లైను లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు వ్యవహరిస్తారని, సభాహ్వానం నిమ్మరాజు నాగేశ్వరరావు నిర్వహి స్తారని వెల్లడించారు. సభా సమన్వయకర్తగా వారణాసి రఘురామశర్మ బాధ్యతలు చేపడ తారని తెలిపారు. విశిష్ట అతిథులుగా బాపట్ల జిల్లా-2 అసోసియేట్ ప్రెసిడెంట్ టి. కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కరి కమలేశ్వరరావు , కోశా ధికారి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి పాల్గొంటారు. అలాగే ఎస్.టి.వో అద్దంకి షేక్ అబ్దుల్ ఖాధర్ , గౌరవాధ్యక్షులు కె. దేవస హాయం , కె. ఝాన్సి లక్ష్మి , ప్రముఖ గ్రానైట్ వ్యాపారస్తులు హాజీ సయ్యద్ మౌలాలి , పూర్వా ధ్యక్షులు షేక్ మస్తాన్, అద్దంకి శాఖ పూర్వ కోశాధికారి మారం కోటేశ్వరరావు ,నర్రా గోపా లరావు హాజరవుతారని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మార్టూరు, ఇంకొల్లు శాఖల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొని సంఘ కార్యకలాపాలపై అభినందనలు తెలియజేయనున్నారు. కార్యదర్శి నివేదికను ఆర్గనైజింగ్ సెక్రటరీ మక్కెన వెంకటేశ్వర్లు , ఆర్థిక నివేదికను జాగర్లమూడి శ్రీనివాసరావు సమర్పిస్తారు. సభానంతరం సీనియర్ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు మధ్యాహ్నం 12 గంటలకు విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత ఉద్యోగ సోదర సోదరీమణులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు.



## వేటపాలెం గర్ల్స్ హైస్కూలులో...

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం గర్ల్స్ హైస్కూల్లో సోమవారం అమరజీవులకు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని మాట్లాడు టతూ వారి త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా యువజన వారోత్సవాల్లో విజేతలైన జి. సుశాంత్ చక్రి, పృథ్వి రిత్విక్ కార్తికేయలను సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గం శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య వేటపాలెంలో ఉన్న ప్రఖ్యాత సారస్వత నికేతనం గ్రంథాలయంను సోమవారం సందర్శించారు. 1918లో స్థాపితమైన ఈ గ్రంథాలయం ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా దేశానికే గర్వకారణంగా నిలుస్తోందని ఆయన ప్రశంసించారు. తెలుగు, సంస్కృతం, హిందీ భాషల్లో తాళపత్ర గ్రంథాలు, అరుదైన ప్రాతప్రతులు, విలువైన పుస్తకాలతో కూడిన విశిష్ట సేకరణ ఈ గ్రంథాలయ ప్రత్యేకతగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. 90 వేలకుపైగా వాల్యూమ్‌లు కలిగిన ఈ గ్రంథాలయం భారతదేశంలోని పురాతన గ్రంథాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందిందని తెలిపారు. 1929లో మహాత్మా గాంధీ ఈ గ్రంథాలయాన్ని సందర్శించి శంకుస్థాపన చేయడం గర్వకారణమని గుర్తుచేశారు. తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణలో సారస్వత నికేతనం కీలక పాత్ర పోషిస్తోందని, అరుదైన గ్రంథాలను భద్రపరచడంలో ఇది ప్రథమ స్థానంలో ఉందని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.





## ఆంధ్రుల ఆరాధ్యదైవం అమరజీవి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహ్మదాపురంనందు ఆంధ్రుల ఆరాధ్య దైవం అమరజీవి పొట్టి శ్రీరాములు అమూల్య ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళి అర్పించిడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ పొట్టి శ్రీరాములు దేశభక్తిని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వారు చేసిన ఆమరణ నిరాహార దీక్షను, ప్రాణత్యాగంను విద్యార్థులకు వివరించి చెప్పారు. సీనియర్ ఉపాధ్యాయిని నాగమణి శ్రీరాములు సంఘ సంస్కరణను, హరిజనోద్ధరణ కొరకు వారు చేసిన కృషిని తెలియజేశారు. పాఠశాలలో వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు ఆలపించిన జాతీయ గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నా యి. పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా స్థానిక భట్టిప్రోలు, అద్దేపల్లి ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో స్థానిక రథం సెంటర్,రెవెన్యూ కార్యాలయం ఆవరణములో,టీ ఎం రావు ఉన్నత పాఠశాల ఆవరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు, ఆర్యవైశ్య నాయకులు అమరజీవి గొప్పతనం గురించి,58రోజుల నిరాహారదీక్ష,ఆంధ్రారాష్ట్ర అవతరణ గురించి వివరించినారు.కార్యక్రమం లో స్థానిక తహసిల్దారు మేక శ్రీనివాసరావు,డిప్యూటీ తహసిల్దారు అనగాని శాంతిలక్ష్మి,ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ, వీఆర్ ఓలు, కార్యాలయ సిబ్బంది,ఎంఈఓ ఎన్.దేవరాజు, ఆర్య వైశ్య సంఘము నాయకులు తూనుగుంట్ల సాయి బాబా, మద్దుల. నారాయణ,బోలిశెట్టి. శ్రీనివాసరావు,బూర్లే. రామ ప్రసాద్,శెనగపల్లి.శ్రీనివాసరావు, చందులూరి. రాకోటేశ్వర రావు, చెన్నా. ఉమామహేశ్వరరావు, కాలేపల్లి శ్రీనివాస రావు బుర్లే చంద్రశేఖర్,నాగ రమేష్ పాల్గొన్నారు.

## పురపాలక సంఘ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



చీరాల, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు ఆయన చిత్ర పఠానికి మునిసిపల్ కమీషనర్ రఘునాధ రెడ్డి పూల మాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాల ప్రభావంతో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని ఉప్పు సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధీరోదాత్తుడు ఆయన అని కొనియాడారు .తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడి లక్ష్యం సాధించిన మహనీయుడు ఆయన అని అన్నారు.తన ప్రాణాలను కూడా లెక్కచేయని ఆయన త్యాగం మనలో స్ఫూర్తి నింపాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణత్యాగంతో నాంది పలికిన ఆ మహనీయునికి శిరస్సు వంచి నమస్కరిస్తూ మరొక్కమారు నివాళి అర్పిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమమునందు రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## గోకులం షెడ్డుకు శంకుస్థాపన చేసిన అడ్డుసుమల్లి

పామూరు, మేజర్‌న్యూస్: పశుసంపద అభివృద్ధే గ్రామ ఆర్థికానికి బలం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. మండలంలోని బొట్ల గూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాధపురం గ్రామంలో గోకులం షెడ్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అడ్డుసుమల్లి ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపదను పరిరక్షించి వాటికి తగిన సంరక్షణ వసతులు కల్పిస్తే గ్రామ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. గోకులం షెడ్ వంటి మౌలిక వసతులు అందుబాటులోకి రావడం వల్ల గ్రామాల్లో అనుబంధ ఉపాధి రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ఎర్రగొళ్ల బాల, కోటపాటి రాజా, అడుసుమల్లి శ్రీనివాసులు, దేవరపు శేషాద్రి, గూడూరు వెంకటాద్రి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల నరసింహారావు, రావెళ్ల మాలకొండయ్యతో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భాషా ప్రయోక్త రాష్ట్రాల కొరకు కట్టుబడి కృషి చేసి రాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా భట్టిప్రోలు మండలంలో పలు ప్రాంతాలలో ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక రథం సెంటర్ లోని సాయిబాబా ఆలయం వద్ద నున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం 50 రోజులకు పైగా ఆమరణనిరాహారదీక్ష చేసి రాష్ట్ర సిద్ధి కోసం అమరజీవి శ్రీరాములు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు,బూర్లే చంద్రశేఖర్,కొత్త నాగా వెంకట రవితేజ,బుర్లె, రామప్రసాద్ కోరాల రవికుమార్,నాగ రాజేష్,శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్త,కొత్త మాసుగుప్తా తదితర ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ధర్మకర్త మండలి ప్రథమ సమావేశం

రేపల్లె మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా జరిపించడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని దేవస్థాన కార్యనిర్వహణ అధికారి దివి వెంకట అప్పలాచార్యులు అన్నారు. సోమవారం మండలంలోని అరవపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానము ధర్మకర్తల మండలి ప్రథమ సమావేశము సదరు దేవాలయ ప్రాంగణములో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఓ మాట్లాడుతూ ఫిబ్రవరి 2026 సంవత్సరము నందు జరగబోవు మహాశివరాత్రి పర్వదినము గూర్చి తీసుకొనవలసిన కార్యాచరణ గూర్చి ధర్మకర్తలు సవివరముగా చర్చించినారు. భక్తులకు సౌకర్యవంతంగా స్వామివారి దర్శన భాగ్యమును కల్పించు విధముగా వారికి సకల సకల ఏర్పాట్లు చేయు విధముగా శాంతి భద్రతలకు భంగం లేకుండా చూడు విధముగా తగు ఏర్పాట్లను చేయుటగూర్చి సుదీర్ఘముగా చర్చించినారు. సదరు దేవాలయములో తీసుకొనవలసిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి చర్చించినారు. భక్తులకు మెరుగైన సౌకర్యములను కల్పించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కార్యనిర్వహణాధికారితో చర్చించినారు.శివరాత్రి ఏర్పాట్లు గూర్చి గతంలో తీసుకున్న కార్యాచరణ గూర్చి ,2026 సంవత్సరము ఫిబ్రవరిలో జరగబోవు మహాశివరాత్రి కి తీసుకొనవలసిన కార్యాచరణ గూర్చి సుదీర్ఘముగా ధర్మకర్తలతో చర్చించినారు తదుపరి ధర్మకర్తలు సదరు తీర్మానములను అన్ని ఏకగ్రీవంగా ఆమోదించినారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కొమ్మూరు సత్యనారాయణ , భూపతి బాలకృష్ణ , బొందలపాటి వెంకట నాగ మల్లికార్జునరావు, బొడ్డు నాగరాజుకుమారి, సదరు దేవాలయ అర్చక స్వామి చావలి రమేష్ బాబు,ధర్మకర్తలు పాల్గొన్నారు .

## పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ పటేల్ వర్ధంతి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: కనిగిరి మునిసిపాలిటీ లోని అమరావతి ఆఫీసు నందు అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ మహనీయుల వర్ధంతి సందర్భ ంగా వారి స్మృతికి ఘన నివాళులు అర్పించారు. హనుమం తుని పాడు మండలం లోని ముప్పాళ్ళ పాడు సొసైటీ ప్రెసిడెంట్ కుందురు నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, కనిగిరి నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తాతపూడి జోన్స్ కుమార్ (బుజ్జి) తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## శివ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారంలో నామన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కళ్యాణం శివ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారమ హోత్సవం లో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యులు, బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, యాజలి కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ ఇక్కుర్తి చక్రపాణి, చిల్ల సత్యనారాయణ మాస్టర్, అరుమళ్ళ సుజిత్, కామిశెట్టి సాయి,చల్లపల్లి యేసోబు, తాండ్ర శ్రీరామ్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, మరియు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్‌గా బి.వి.రమణారావు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల ఇన్చార్జి తహసీల్దార్‌గా బి.వి.రమణారావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేయుచున్న లక్ష్మీనారాయణ సెలవు పెట్టడంతో ఇన్చార్జి తహసీల్దారును నియమించారు తాళ్లూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న రమణారావును ముండ్లమూరుకు ఇన్చార్జి తహసీల్దార్‌గా జిల్లా కలెక్టర్ నియమించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, కార్యాలయం సిబ్బంది వీఆర్వోలు అభినందించారు.

## నేడు విద్యుత్తు వినియోగదారుల అవగాహన ర్యాలీ



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలో విద్యుత్ వినియోగదారుల అవగాహన ర్యాలీ మంగళవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు ఈఈ శ్రీనివాసులు తెలిపారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా దర్శి పొదిలి రోడ్డులోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం నుండి గడియారం స్తంభం వరకు ఉదయం 10గం.లకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖా ఈఈ పి.శ్రీనివాసులు తెలిపారు. దర్శి నగరవాసులతో పాటు అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని ఈఈ కోరారు.

సూర్య
www.suryaa.com



# కార్మికుల వేతనాలు సత్వరమే చెల్లించాలి

**వేతనాలు చెల్లించకపోతే 19 నుంచి సమ్మె**

**ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ హెచ్చరిక**

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ, కనిగిరి పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషిస్తూ మున్సిపల్ విధులను నిర్వర్తిస్తున్న ప్పటికీ రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని విమర్శించారు. రాష్ట్రంలోని ఇతర పురపాలక సంఘాల్లో కార్మికులకు జీతాలు చెల్లిస్తున్న ప్పటికీ కనిగిరిలో మాత్రం నిర్లక్ష్యం వహించడం అన్యాయమన్నారు. ఈ నెల 18వ తేదీ లోపు పెండింగ్ జీతాలు చెల్లించకపోతే 19వ తేదీ నుంచి సమ్మె బాట పడతామని హెచ్చరించారు. కార్మికుల సహనాన్ని పరీక్షించవద్దని, వెంటనే సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరారు. అనంతరం కార్మికుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏఐటీయూసీ అధ్యక్షులు సయ్యద్




యాసిన్ నేతృత్వంలో మున్సిపల్ కార్మికులు నాసర్, పొదిలి ఖాసింపీరా తదితరులు మున్సిపల్ మేనేజర్‌ను కలిసి అందజేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోటయ్య, అశోక్, కిరణ్, ఖాదర్ వలి, రవి, రత్తయ్య, తాజుద్దీన్, సుబ్రహ్మణ్యం, ఏసుబాబు, శేషయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఉన్నతికి జీవితాంతం పొట్టి శ్రీరాములు కృషి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అణగారిన వర్గాల ఉన్నతికి అమర జీవి పొట్టి శ్రీరాములు జీవితాంతం కృషి చేశారని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా శ్రీరామ్ మూర్తి అన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా మండలంలోని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమర శ్రీరామమూర్తి జిల్లా వాసవి సేవాదల అధ్యక్షుడు భాను ప్రకాష్ యువజన సంఘం సెక్రటరీ గార్లపాటి కృష్ణ, బిజెపి సీనియర్ నాయకుడు తమ్మన శ్రీనివాసరావు, పులికొండ శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసినివాళ్లు అర్పించారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలంతా అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుంచుకోవాలని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి దినోత్సవాన్ని స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో ఘనంగా కొనియాడారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రం కోసం తెలుగు మాట్లాడే ప్రజలందరి కోసం ఒక ప్రత్యేక రాష్ట్ర సాధనకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువకూడదని చెప్పారు.కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం బోధన, బోధనేతర సిబ్బంది, టైం స్కేల్ సిబ్బంది పొట్టి అమరజీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుంచుకొని నివాళులర్పించారు.

## ఎల్ఐసి ఏఓఐ నల్ల రిబ్బలతో నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎల్ఐసిలో నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏవోఐ ( సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో సోమవారం కనిగిరి ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్లు నిరసన తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెట్టడం వలన ఎల్ఐసి లో ప్రమాదం ముంచుకొస్తే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ సభ్యులు కైపు వెంకటేశ్వర రెడ్డి కనిగిరి ఎస్ఓ అధ్యక్ష, కార్యదర్శులు వీకే రావు, ఏ.రాజశేఖర్ రెడ్డి, నాయకులు కే.అనూక్, కే.సునీల్, కంచర్ల సత్యనారాయణ, బషీర్, సిహెచ్‌వి నారాయణ, రహమాన్, పి.మహేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు క్రీడా దుస్తులు అందజేసిన బొబ్బూరి రమేష్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరి డివిజన్ స్థాయిలో సోమ, మంగళవారంలో జరగనున్న ఉపాధ్యాయుల ఆటలపోటీల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ టీషర్టులను బిఎన్ఆర్ నాయుడు పేరుమీద ఉపాధ్యాయులకు అందజేశారు. సోమవారం మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాదరావు అధ్వర్యంలో ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులను ప్రోత్సహించి క్రీడల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు క్రీడాదుస్తులు అందజేయడం అభినందనీయమని అదేవిధంగా డివిజన్



స్థాయిలో ఉపాధ్యాయులు క్రీడల్లో రాణించి మండలానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజిలో పోస్టుల నియామకంలో అక్రమాలు నిరోధించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీలో భర్తీ చేసే టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకంలో అక్రమాలు జరగకుండా నిరోధించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. సోమవారం ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గీతాంజలి కి పోస్టుల భర్తీలో అక్రమాలు జరగకుండా ఉండాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీలో జరుగుతున్న టైపిస్ట్,జూనియర్ అసిస్టెంట్ల ఉద్యోగాల నియామకల్లో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలకు చాలామంది అప్లై చేసుకున్నారని, వారి సర్టిఫికెట్లను గుర్తించి నిజమైన అర్హులకు ఉద్యోగాలు వచ్చు లాగున చూడాలని, దాంతోపాటుగా రిజర్వేషన్‌లో రోస్టర్ విధానాన్ని పాటించాలని, మెడికల్ కాలేజీలో ఉన్న తక్కువ పోస్టుల్లో నాన్ లోకల్ వారికి ఉద్యోగాలు ఇస్తే,లోకల్ లోఉన్నవారు ఇబ్బంది పడతారని వాటిని కూడా సరిచేయాలని ఏవో గీతాంజలిని కోరడం జరిగింది.



దీనిపై స్పందించిన ఏవో తప్పనిసరిగాలని రిజర్వేషన్ రోస్టర్ విధానాన్ని పాటిస్తామని, నకిలీ సర్టిఫికేట్ తో అప్లై చేసుకున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, తేళ్ల జయరాజ్, పొగడ్త నారాయణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గంగసాని ఆధ్వర్యంలో ఒంగోలుకు భారీ తరలింపు

పామూరు, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఒంగోలులో నిర్వహిస్తున్న కోటి సంతకాల నిరసన ర్యాలీకి పామూరు నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనలతో పామూరు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య హక్కును దెబ్బతీసేదిగా ఉందని గంగసాని హుస్సేన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఒంగోలులో జరుగుతున్న నిరసనలో పామూరు శ్రేణులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య,కల్లూరి రామిరెడ్డి, పిన్నిక రత్తయ్య, షేక్ గయాజ్, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, ఎలికా అచ్చయ్య పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు ఆశయాలు మార్గదర్శకం

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగు జాతి గర్వించదగిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన చేసిన త్యాగమే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పునాదిగా నిలిచిందని పామూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు.పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కనిగిరి వైయస్ఆర్సీపీ నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనల మేరకు సోమవారం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి గంగసాని హుస్సేన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే ధ్యేయంతో 58రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు విడిచిన మహనీయుడి త్యాగాన్ని ఎవరూ మరచిపోవద్దు అన్నారు. యువత ఆయన ఆశయాలను గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, నాయాబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల ఇరుముడి



సిఎస్.పురం,మేజర్‌న్యూస్: సోమవారం సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప మాలధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమం కోలాహలంగా జరిగినది.ఈసందర్భంగా అయ్యప్పస్వామి పీఠం ఆవరణలో మాలధారణ స్వాములచే గణపతి వివిధ రకాల హోమపూజలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకం నిర్వహించి అయ్యప్పస్వామి శరణుగోషల మధ్య ఇరుముడులు కట్టించుకుని వైభవంగా దేవస్థానం నందు ప్రదక్షిణలు చేసి అనంతరం శబరిమల బయలుదేరి వెళ్ళారు. అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా పీఠం ఆవరణ భక్తులు కుటుంబసభ్యులు అభిమానులతో కోలాహలంగా సందడి నెలకొన్నది.

## కందుల విగ్నేష్‌కు స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపిన అనిల్

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి పట్టణానికి వచ్చిన సందర్భంగా సోమవారం టీఎన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ మర్యాదపూర్వకంగా కలిసి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కందుల విగ్నేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి , స్వీట్లు తినిపించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ,శబరిమల అన్న ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టిశ్రీరాములు సంకల్పం ఆచరణీయం: ఎస్పీ

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్ల, డిసెంబర్ 15: అమరజీవి పొట్టి శ్రీరాములు మొక్కవోని దీక్షను నేటి యువత ఆదర్శంగా తీసుకొని లక్ష్య సాధనలో ముందుకు సాగాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1901లో జన్మించిన పొట్టి శ్రీరాములు చిన్ననాటి నుంచే సేవాభావంతో, త్యాగబుద్ధితో పెరిగారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సత్యం-అహింస సిద్ధాంతాలను జీవితాంతం ఆచరించారు. 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి, 58 రోజుల తర్వాత 1952 డిసెంబర్ 15న ప్రాణత్యాగం చేశారు.



ఆయన త్యాగమే ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందనీ ఎస్పీ తెలిపారు. పొట్టి శ్రీరాములు కేవలం ఒక వ్యక్తి కాక, ఒక ఉద్యమం, ఒక స్ఫూర్తి. ఆయన జీవితం త్యాగం, నిబద్ధత, నిజాయితీకి ప్రతీక. నేటి యువత ఆయన దీక్షను ఆదర్శంగా తీసుకొని లక్ష్య సాధనలో ముందుకు సాగాలని, పోలీస్ సిబ్బంది ప్రజాసేవలో అదే సంకల్పంతో విధులు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డీఎస్పీ పి. బాల మురళీకృష్ణ, ఏఆర్ డీఎస్పీ పి. విజయసారధి, ఏఓ బి. శ్రీనివాసరావు, ఆర్.ఐ. షేక్ మౌలుద్దీన్, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మెగా జాబ్‌మేళా



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సౌజన్యంతో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా మంగళవారం జరగనుంది. దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులో గల గవర్నమెంట్ డిగ్రీ కాలేజీనందు జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళాలో అమర్ రాజా గ్రూప్, జాయ్ అలికాస్, ఎల్ అండ్ టి కన్‌స్ట్రక్షన్స్, హేటరో లాబ్స్, శంకర్ కియా, టీవీఎస్ ఇండియోన్, పైనీర్ మహేంద్ర, ఫ్యూచర్ ఐటీ సొల్యూషన్స్, ఫ్లూక్సటేక్ సొల్యూషన్స్ వంటి ప్రధాన రంగాల నుండి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, బి.టెక్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం కలిగిన అభ్యర్థులు కూడా అవకాశం పొందగలరు. ప్రకాశం జిల్లా యువత, దర్శి నియోజకవర్గం లోని యువత అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్తుకు పునాది వేయాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు.

## ఏపి స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో గుంటూరుకు చెందిన లాంనవమి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో ఆర్ట్స్ కళాశాలలో రెండు రోజులు జరిగిన స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ ఈవెంట్స్ 50 ప్లస్ లో లాంగ్ జంప్ లో ఫస్ట్ ప్లేస్ సాధించి గోల్డ్ మెడల్ , త్రిబుల్ జంప్ లో ఫస్ట్ ప్లేస్ సాధించి గోల్డ్ మెడల్ సాధించి న గుంటూరుకు చెందిన లాంనవమి. అదేవిధంగా జావిల్లింగ్ త్రో లో సెకండ్ ప్లేస్ సాధించి, సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్న లాం నవమి. ఆమె అంగనవాడి డ్వాక్రా సాధికారిక సంస్థ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా కూడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మెడల్స్ సంపాదించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మేకా రాజేష్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలండర్ ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, కేసన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నీటితోనే రైతుల అభివృద్ధి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రైతులకు సమృద్ధిగా నీరు అందించగలిగితే రైతులు అభివృద్ధి చెందుతారని నీచే అగ్రికల్చరల్, ఆర్గనైజింగ్ ఫార్మరి లిమిటెడ్ చైర్మన్ ఎకనామికల్ వీకర్ సెక్షన్ (ఫార్మర్) లీడర్ హరి శరణ్ దేవగన్ అన్నారు. తిరుపతి పర్యటన కోసం వచ్చిన ఆయనకు సోమవారం విమానాశ్రయంలో గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ నరసింహ, విశ్రాంత ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం రేణిగుంట మండల అధ్యక్షుడు పిల్ల పాలెం రాము తదితరులు శాలువ కప్పి, పూలమాలలు వేసి, పూలబొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన విమానాశ్రయ పోర్టికోలో విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రాయితీల కంటే నీరు ముఖ్యమన్నారు. వ్యవసాయం చేసే రైతులకు పూర్తిస్థాయిలో నీటిని సమకూర్చగలిగితే రైతే రాజు అవుతాడని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు సక్రమంగా రైతులకు చేరడం లేదన్నారు. ప్రభుత్వం పదివేల రూపాయల నిధులు రైతులకు విడుదల చేస్తే రైతుకు కేవలం రూ. 2వేలు మాత్రమే చేరుతున్నదన్నారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అన్నారు. సన్నకారు రైతులు గానే మిగిలిపోతున్నారని భూస్వాములు ఇంకా భూస్వాములు అవుతు న్నారని అన్నారు. వ్యవస్థలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తా మన్నారు. రైతులకు సక్రమంగా నీరు అందించ గలిగితే అంతకంటే రైతులకు భాగ్యం లేదన్నారు.

## 21న జాతీయ స్థాయి పల్స్‌పోలియో

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్ల, డిసెంబర్ 15: జాతీయ స్థాయి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఈనెల 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన గోడపత్రాలను ఆయన విడుదల చేశారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 21వ తేదీన అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల మందు వేయాలని, 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించిన 17 వైద్యశాలలకు కలెక్టర్ అవార్డులు ప్రదానం చేసి, సంబంధిత వైద్యాధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 75 అర్జీల స్వీకరణ

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్ల, డిసెంబర్ 15: వృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా, సహృదయ భావనతో వ్యవహరిస్తూ వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 75 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, నగదు లావాదేవీలు, వృద్ధులను నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఫిర్యాదులు తదితర అంశాలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, డిసిఆర్బీ డీఎస్పీ పి. బాల మురళీకృష్ణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ కె. భుజంగరావు, పీజీఆర్ఎస్ సెల్ డబ్ల్యూఎస్ఐ లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు ఆహ్వానం: తహశీల్దార్ శ్రీనివాసులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధి లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ, ఇతర సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తు న్నట్లు తహశీల్దార్ టి.శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ప్రతి నెల ఒక్కొక్క గ్రామంలో నాలుగు పర్యాయాలు సందర్శించి ఆ గ్రామాల్లో ఉన్న సమస్యలపై సమీక్ష జరిపి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించబడును. డిసెంబర్ నెల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఈ నెల 18, 24, 30 తేదీల్లో మండల స్థాయి అధికారులు పాల్గొంటారని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## శ్రీరాములు జీవితం నేటితరానికి ఆదర్శం



దర్శి, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేద్దామని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగమూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు, మహనీయుడని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహా వ్యక్తి పొట్టిశ్రీరాములు అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల ద్వారా వారి జీవితాల నుంచి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశభక్తితో మెలగాలని డాక్టర్ లక్ష్మీ కోరారు.



## త్రోబాల్ పోటీల్లో గెలిచి మండల పేరు నిలబెట్టాలి

దర్శి, మేజర్‌న్యూస్: మండల ఉపాధ్యాయినీల త్రో బాల్ పోటీల్లో విజేతలుగా నిలిచి దర్శి మండలానికి మంచి పేరు రావాలని దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు కోరారు. మండలంలోని మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలలో కనిగిరి డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. మహిళా క్రీడాకారులకు దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు క్రీడా దుస్తులను అందజేశారు. అదే విధంగా డివిజన్ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు ఉపాధ్యాయులకు కూడా క్రీడా దుస్తులను ఏఎంసీ చైర్మన్ అందజేశారు. మండల విద్యాశాఖ అధికారులు మాలకొండయ్య రమాదేవిలా ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులను ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావులు అందజేశారు.



## రాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన శ్రీరాములు

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన మహోన్నత వక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సంధర్భంగా అమరావతి గ్రౌండ్‌లో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలానికి చెందిన వాడు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. వారి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, పట్టణ ఉపాధ్యక్షులు కొలిపర్తి మారుతీ కుమార్, కొట్టే నాగ ప్రసాద్, నాయకులు ఆర్ శ్రీనివాసరెడ్డి, ఆంజినాయుడు, వివిఆర్ మనోహరరావు, దొడ్డా సుబ్బారెడ్డి, సంధాని, ఐవి నారాయణ, మూలే బాలిరెడ్డి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.